# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

## వరంగల్ హనుమకొండ

గురువారం 23 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 23, 2023 | WARANGAL HANUMAKONDA | పేజీలు PAGES : 16


### వొడితల సతీశ్‌కుమార్ వల్లే హుస్నాబాద్ అభివృద్ధి

- నియోజకవర్గానికి రూ.9వేల కోట్లు
- అందులో అభివృద్ధికే 5,640 కోట్లు
- సంక్షేమానికి 3,427 కోట్లు
- సతీశ్ మళ్లీ గెలిస్తే అభివృద్ధి జాతరే
- ముల్కనూర్ రోడ్‌షోలో మంత్రి కేటీఆర్
- కిక్కిరిసిన ముల్కనూర్ చౌరస్తా..
- గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం

16



ముల్కనూర్ రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, పక్కన హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీశ్‌కుమార్

# కరీంనగర్‌లో చెల్లని పొన్నం హుస్నాబాద్‌లో చెల్లుతడా?

‘తన సొంత నియోజకవర్గం కరీంనగర్‌లో ఏపనీ చేయలేదన్న కారణంతో తిరస్కరించబడి చెల్లని రూపాయిగా మారిన పొన్నం ప్రభాకర్ ఇప్పుడు హుస్నాబాద్‌లో చెల్లుతడా?’ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ చౌరస్తాలో హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌తో కలిసి బుధవారం సాయంత్రం నిర్వహించిన రోడ్‌షోలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. సౌమ్యుడు, మంచి వ్యక్తి అయిన సతీశ్‌కుమార్, హుస్నాబాద్ నియోజకవర్గానికి ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. రూ.9వేలకోట్లకు పైగా నిధులతో నియోజకవర్గాన్ని బాగు చేసిన సతీశ్‌ను మళ్లీ గెలిపిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి జాతరేనని స్పష్టం చేశారు.

- భీమదేవరపల్లి, నవంబర్ 22



మంత్రి కేటీఆర్ రోడ్ షోకు తరలివచ్చిన అశేష జనవాహిని



వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో ‘మీట్ ది ప్రెస్’లో మాట్లాడుతున్న చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

## నిస్వార్థం, నిజాయితీ నిబద్ధతతో పనిచేశా

**ఉద్యమకారునికి.. ఉద్యమకారులను కాల్చిన వ్యక్తికి మధ్య ఎన్నికలు**

- అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశా
- నా గెలుపులో జర్నలిస్టుల సహకారం మరువలేనిది
- ప్రజల ఆశీస్సులతో మళ్లీ గెలుస్తా..
- ‘మీట్ ది ప్రెస్’లో ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ ‘పశ్చిమ’ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్

3

### మహానటులను నమ్మి మోసపోకండి

**గూండాలు, రౌడీలకు గులాంగిరి చేస్తారా..?**

ఆత్మగౌరవంతో గులాబీ జెండా ఎగురవేస్తారా?

ఓటర్లు ఆలోచించుకోవాలి

బీఆర్ఎస్ ‘తూర్పు’ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని

11



# పాత రోజులు వద్దేవద్దు

ఇప్పుడే మంచిగ నడుస్తాంది

**మూడు గంటల కరెంటుతో మూడు మడులు కూడా పారవ్వు**

### 10హెచ్‌పీ మోటర్లు పెడితే నీళ్లు ఆగుతయా?

- అంత ధరపెట్టి ఎవరు కొనాలె?
- కాంగ్రెసోళ్లు సోయిుండే మాట్లాడుతున్నరా?
- ధరణి తీసేస్తే మళ్ల గోసనే.. దళారుల వ్యవస్థ వస్తే ఆగమైతం
- తెగేసి చెబుతున్న కర్షకలోకం

మధ్యపేజీలో

‘నాడు వచ్చీరాని కరెంటుతోని అరిగోస పడ్డం.. ఇప్పుడు 24గంటల కరెంటు తోటి రంది లేకుంట ఎవుసం చేస్తున్నం.. రాత్రిపూట పొలాలకాడికి పోయే బాధ తప్పింది. కాంగ్రెసోళ్లకు ఎవుసం తెలిసి మాట్లాడుతున్నరో.. తెల్వక మాట్లాడుతున్నరో.. మూడు గంటల కరెంటు తోని పొలాలకు నీళ్లెట్ల పారిస్తరో వాళ్లకే తెల్వాలె.. ఇప్పుడు వేలు, లక్షలలున్న మోటర్లను తీసేసి వేలకు వేలు పెట్టి 10హెచ్‌పీ మోటర్లు కొనాల్నా? ఏన్నుంచి తేవాలె పైసలు? అంత పెద్ద మోటరు పెట్టి నీళ్లు గుంజుతె భూమిల ఊట ఉంటదా? సోయిుండే మాట్లాడుతున్నరా వాళ్లు.. ధరణి తీసేస్తరట. ఎందుకు మళ్ల పాత దళారుల వ్యవస్థ తెచ్చి లొల్లులు కొట్లాటలకా?’ అంటూ కర్షక లోకం మండిపడుతున్నది. పాత రోజులను మళ్లీ తాము కోరుకోవడం లేదని, ఇప్పుడు ప్రశాంతంగ బతుకుతున్న తమ జీవితాల్లో నిప్పులు పోయొద్దని తెగేసి చెబుతున్నది.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 22



మడికొండ : ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్

### కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే ఢిల్లీదే పెత్తనం

- ఆగం చేసే పార్టీలు మనకొద్దు
- బీఆర్ఎస్‌తోనే భద్రత, భరోసా
- వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి
- శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మేయర్ గుండు సుధారాణితో కలిసి 44, 45వ డివిజన్లలో ప్రచారం

14

### కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆకలి బతుకులే..

- పేదలకు అండగా నిలిచిన సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్ పాలనలో గడపగడపకూ సంక్షేమం
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- పరకాల పట్టణంలో ఎన్నికల ప్రచారం

16



ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి స్వాగతం పలుకుతున్న 10వ వార్డు ప్రజలు